

వివరాలు మెయిన్‌లో

## రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 15 నవంబరు, 2024 | పేజీలు : 6


# సరైన తేమ శాతంతో ధాన్యం కొనుగోలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం /(నల్లగొండ) నకిరేకల్ :** సరైన తేమ శాతంతో దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయనట్లయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నకిరేకల్ మండలం, చందుపట్ల,తాటికల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ తేమశాతాన్ని,కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కేందద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ సరైన తేమ శాతంతో ధాన్యం వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఆలస్యం చేసినట్లయితే ధాన్యం తేమ శాతం పెరిగి, వర్షం వస్తే తడిసిపోయే అవకాశం ఉందని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆక్కడ తేమశాతాన్ని, ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు, సన్న రకాలు వేరువేరుగా తీసుకోవాలని ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని కలపవద్దని చెప్పారు.కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

# మూడు పంటలకు సాగునీరు

### ఎమ్మెల్యే మందుల సామేలు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** రైతులకు మూడు కార్లకు సాగునీరు అందించేందుకు చెక్ డాంలు నిర్మాణం చేపడుతామని తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని మానాయికుంట గ్రామంలో మూసీవాగుపై చెక్ డాంలు నిర్మాణానికి అధికారురతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటగా మానాయికుంట గురజాల మధ్యలో ఒక చెక్ డాం నిర్మాణం చేపట్టిన తర్వాత ఐదు చెక్ డాంలు నిర్మాణంకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మూసీవాగులో వృధాగా పోతున్న జలాలను చెక్ డాంలతో నిలిపివేస్తే రైతులకు ఏటిబోర్లు ఎద్దటిలో వట్టిపోకుండా నీళ్ళు సంవృద్దిగా ఉండి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్తానని చెప్పారు. మూసీవాగుపై కూడా చెక్ డాంలు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీమంత్రి కేటీఆర్ లగచర్ల ఘటనపై ప్రభుత్వంపై కుట్ర జరుగుతోందని కేటీఆర్ దాని వెనుక ఉండి తతంగం నడిపించాడని ఆరోపించారు. రౌడీ మూకలను పెట్టి అధికారులపై దాడులు చేయిండం ప్రజలు గమనిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్మాణానికి భూసేకరణ, ప్రజాభిప్రాయం చేస్తుండగా కుట్రతో అడ్డకోవడం తగదన్నారు. కేటీఆర్ దందాలు, దౌర్జన్యాలు, ప్రజలకు తెలుసు కేటీఆర్ అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై త్వరలోనే బండారం బయట పడుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం



**ప్రజాపక్షం/యాదాద్రి :** క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా రాజాపేట మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్, టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జెసి(బి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన గురుకుల జోనల్ స్థాయి క్రీడలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆటలో గెలుపు, ఓటములు సహజమని, ఆటలు ఆడే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థి దశ నుండే కష్టపడడం అలవాటు చేసుకోవాలని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నుండి వచ్చిన పిల్లలే ఉన్నత శిఖరాన్ని అధిరోహిస్తున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మీ పాఠశాలకు రావడం సంతోషంగా ఉందన్నారు. వ్యక్తి జీవితంలో క్రీడలు ఎంతో ప్రభావితం చేస్తాయని, ముఖ్యంగా శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని సూచించారు. గురుకుల పాఠశాల స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్ మాట్లాడుతూ కలెక్టర్ పదవ జోనల్ స్థాయి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం మా అదృష్టంగా భావిస్తున్నన్నారు. కలెక్టర్ టీచర్ స్థాయి నుండి కలెక్టర్ స్థాయి వరకు వెళ్లడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సందేశం ఇచ్చారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.రాజు, క్రీడ పోటీలకు జోనల్ ఆఫీసర్ విద్యా రాణి, డిసిఓ జగదీశ్వర్ రెడ్డి, జనగాం డిసిఓ శ్రీనివాస్, క్రీడల సమన్వయ కర్త జి.శ్రీనివాస్, పిడి వెంకటేశ్వర్లు, జెవిపి శోభ రాణి, పిఈటి శృతి పాల్గొన్నారు.

# పంట ఆన్‌లైన్ నమోదులో అవకతవకలు





**ప్రజాపక్షం/మునుగోడు:** రైతులు పండించిన పంటలను ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందేందుకు రైతు ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు వేశారని ఆయా గ్రామాల కు కేటాయించిన వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు నుంచి వివరాలను చెకరించి ఆన్లైన్లో నమోదు చేస్తారు.నమోదు ఆధారంగా రైతులు పండించిన వరి,పత్తి పంటలను అమ్ముకొని మద్దతు ధర పొందూతారు కానీ ప్రస్తుతం మండలంలో రాష్ట ప్రభుత్వం ఐకెపి,పిఎసిఎస్ ఎఫ్ టి ఓ కేంద్రాల ద్వారా వడ్లను,భారత ప్రభుత్వం సిసిఐ కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్నారు.మునుగోడు మండలంలో రైతులు అధికంగా పత్తి పంటలు సాగు చేశారు.కానీ మండల విస్తరణ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పంట నమోదు చేసేటప్పుడు అధికంగా పత్తికి బదులు వరి పంటలు సాగు చేసినట్లుగా ఆన్లైన్లో నమోదు చేయడం కారణంగా సిసిఐ కొనుగోలు ద్వారా పత్తిని అమ్ముకునే రైతులు ఆన్లైన్లో పత్తి బదులుగా వరి పంట వేసినట్టుగా ఆన్లైన్లో చూపించడంతో అధికారులు రైతులు తీసుకువచ్చిన పంటలను కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు.ఆన్లైన్లో పంటలను సరి చేసుకునేందుకు వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఆన్లైన్లో ఇప్పుడు సరి చేసుకునే అవకాశం లేదని అధికారులు చెప్పడంతో చేసేది ఏమీ లేక దళాలను ఆశ్రయించి తక్కువ ధరకు పత్తి అమ్ముకుంటున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత వ్యవసాయ శాఖ అధికారు లు ఆన్లైన్లో పంటలను సరిచేసుకునే విధానాన్ని కల్పించాలని పలువు రైతులు కోరుతున్నారు...

ముకముల శంకర్ చొల్లేడు పత్తి రైతు

నాకు ఉన్న నాలుగు ఎకరాలలో పత్తి పంటను సాగు చేశాను సిసిఐ కొనుగోలు ద్వారా పత్తిని అమ్ముకుందామంటే వ్యవసాయ అధికారులు వరి పంట కింద నమోదు చేయడం వల్ల పత్తిని సిసిఐ కేంద్రాలలో అమ్ముకోలేకపోతున్నాను.

# చంద్రమ్మ మృతి సిపిఐకి తీరని లోటు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధులు జంగ ఎల్లయ్య సతీమణి చంద్రమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరనిలోటని యాదాద్రి భువనగిరి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గురువారం మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీకి జంగా చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల ఆమె కుటుంబాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, చెక్క వెంకటేష్ కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా గోద శ్రీరాములు మాట్లాడుతూ ఎల్లయ్య కొమ్మిడి కోదండరామిరెడ్డితో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారన్నారు.





## బాలల దినోత్సవం

**ప్రజాపక్షం/మునగాల:** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీసాయి గాయత్రి పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి ఉన్నతమైన చదువులు చదివి మంచి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. అంతకు ముందు విద్యార్థులు ఉపాధ్యాయ వేషాదారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్, ప్రధానోపాధ్యాయులు రణబోతు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, బుచ్చిరెడ్డి, ఉమా, మంగా, అంజలి పాల్గొన్నారు.

## వరికోతలు కోసేటప్పుడు జాగ్రత్తలు ముఖ్యం



**ప్రజాపక్షం/మునగాల:** వరి కోతమిషన్లు వరి కోతలు కోసేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లు అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో వరికోత మిషన్ల యాజమానులు, డ్రైవర్లు, ఏజెంట్ల సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వరి గింజ పూర్తిగా ఎండిన తర్వాతే వరికోత ప్రారంభించాలని, వరి కోసేటప్పుడు ముందు, వెనుక చూసుకొని, పైన విద్యుత్ తీగలు తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ సన్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజు, ఎఇవోలు , ఐకెపి, పిఎసిఎస్ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## భావితరానికి బాలలు ఆదర్శంగా నిలవాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** భావితరానికి బాలలు ఆదర్శంగా నిలవాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో భవిత సెంటర్‌లోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో పాటు అంగన్‌వాడీ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని నేడు బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి వారి భవిష్యత్‌కు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బాణోలు సతీష్, గౌరవ అధ్యక్షులు, సలహాదారులు కరుణాకర్, ఈదయ్య, వెంకటేశ్వరరావు, రాము, హర్ష, బాలు, ఉపేందర్, మణికంఠ, గోపి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** రైస్ మిల్లుల ద్వారా, ఐకెపి కేంద్రాల ద్వారా అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇంత వరకు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడం వల్ల రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మిల్లులకు కేటాయింపులు చేయక ధాన్యం కాంటాలు కావడం లేదని, దీని వల్ల రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, చందా చంద్రయ్య, దేవరం వెంకటరెడ్డి, వీరబోయిన వెంకన్న, ఎస్‌కె సైదా, విజయలక్ష్మి , బచ్చలకూర స్వరాజ్యం, స్టాలిన్‌రెడ్డి, ఉపేందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులెదుర్కొంటున్న రైతాంగం



**ప్రజాపక్షం/చిట్యాల:** ఒక వైపు వర్షాలు సరిగా లేక పంటలు పండని పరిస్థితి, మరోవైపు రైతు బంధు లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని మాజీ ఎంఎల్‌సి, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి రైతుల గోసను వినిపించే ప్రయత్నం చేశారు. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎలాంటి సాగునీటి వసతి లేని చిట్యాల మండల రైతులకు కరువు కాటకాలు శాపంగా మారాయి, ఖరీఫ్‌లో 5 ఎకరాల విస్తీర్ణంలో వరి ధాన్యం పండించే రైతులు నీటి సౌకర్యం లేకపోవడంతో కేవలం ఒక ఎకరం భూమిలోనే వరి పంట వేయడంతో ధాన్యం ఉత్పత్తి తక్కువగా వచ్చిందని వాపోయారు. రైతు పెట్టుబడికి ఇవ్వవలిసిన రైతు బంధు డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వక పోవడం వల్ల రైతాంగం అనేక అప్పుల పాలౌతున్నారని, ఈ విషయంలో కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు న్యాయం చేయాలని సీతారాములు కోరారు. ఆయన వెంట సిపిఎం నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, లడే రాములు,ఐతరాజు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స




**ప్రజాపక్షం /నిడమనూరు:** మహిళల ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్ మహిళలకు ఎంతో అవసరమని జీసిడిఓ పెండ్యాల సరిత అన్నారు. గురువారం మండల పరిధి లోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో రాణి లక్ష్మి భాయ్ ఆత్మరక్ష ప్రశిక్షణ్ కార్యక్రమం లో భాగంగా పాఠశాల లో జ్యోతి ప్రజ్వలన చేసి బాలికలకు కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనేటి సమాజం లో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నప్పటికి లైంగిక వేధింపులు మాత్రం తగ్గడం లేదని అందుకు మహిళలు కరాటే శిక్షణ పొందడం ద్వారా తమను తాము కాపాడుకోవచ్చునని ఆమె అన్నారు.విద్యార్థులు విద్య తోపాటు, క్రీడల్లోనూ రాణించడంతోపాటు పాఠశాల లో అందిస్తున్న కరాటే శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి వెంకన్న, పాఠశాల ప్రత్యేక అధికారి పద్మరాణి, ఉపాధ్యాయులు అశ్విని, షాహిన్ సుల్తాన్, అనిత,చంద్రకళ, పిఈటి నాగలక్ష్మి వెంకట్, రమేష్,నరహరి పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు




**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** అసాంఘిక చర్యలకు పాల్పడిన వ్యక్తులకు కఠిన శిక్షలు ఉంటాయని నకిరేకల్ సివిల్ జడ్జ్ షేక్ ఆరిఫ్ అన్నారు.గురువారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్స్ అఫీషియల్ చైర్మన్ , మండల లీగల్ సర్వీస్ కమిటీ నకిరేకల్ వారి ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా శాలిగౌరారం రూరల్ సిఐ కొండల్ రెడ్డి , ఎస్సై డి సైదులు మాట్లాడుతూ డ్రగ్స్ , మత్తు పదార్థాలు వలన జరిగే అనర్థాలతోపాటు పోక్స్ చట్టాలపై అవగాహన కల్పించారు.చిన్న పిల్లలు , స్కూల్ విద్యార్థులకు మోటార్ వాహనాలను ఇవ్వకూడదని, ఆ విధంగా ఇచ్చినట్లయితే తల్లిదండ్రులు శిక్షారులు అవుతారని, లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఆడపిల్లలను ఏడిపించడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే అవుతది కాబట్టి చట్ట ప్రకారం శిక్షార్హు లు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బార్అసోసియేషన్ అధ్యక్షుడు పులిజెర్ల శంబయ్య ,వల్లాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ,వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## సహకార వారోత్సవాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అఖిల భారత 71వ సహకార వారోత్సవాలను హుజూర్‌నగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నరేందర్ రెడ్డి,కంచర్ల మధుసూదన్‌రెడ్డి,దేవరం మల్లీశ్వరీ, దుగ్గి బ్రహ్మం,కటారి శ్రీను,కందుల పద్మ,రాయల వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి ఓపెన్ ఐస్‌సొసైటీ చేయూత



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారికి ఓపెన్ ఐస్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ గురువారం ఆర్థిక సహాయం చేశారు. హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బడిశా వీరయ్యమౌనిక దంపతుల 22 నెలల చిన్న కూతురు శాన్వీ కి పనిమోనియా అనే వ్యాధి రావడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురికావడం జరిగింది. వైద్యం ఖర్చులకు గానూ 40 లక్షల వరకు అవుతాయని వైద్యులు తెలిపారు. ఆర్థిక స్తోమత లేని దంపతులు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రాము,ప్రశాంత్‌లు శాన్వీ చికిత్స నిమిత్తం ఆమె తల్లిదండ్రులకు రూ. ఐదువేలను అర్థిక సహాయంగా అందజేశారు.

## అంగన్‌వాడీకి కుర్చీలు బహూకరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లోని అంగన్‌వాడీ 5వ కేంద్రం నందు చిల్డ్రన్స్ డేను ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ పర్యవేక్షణలో టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారవేత్త జూలకంటి చిన్నఅప్పారావు సతీమణి కీర్తిశేషులు భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు జూలకంటి ఉపేందర్‌మమతలు గర్భిణీ స్త్రీలు కూర్చోని బోజనం చేసేందుకు వీలుగా రూ. ఐదు వేలు విలువ కలిగిన 10 కుర్చీలు, పిల్లలు ఆడుకునేందుకు రెండు వేలు విలువకలిగిన పిల్లల ఆట వస్తువులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాము, బాచిమంచి కొండయ్య,ఆయా ఉమాచ గర్భిణీస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల బలోపేతానికి వారోత్సవాలు దోహదం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సహకార సంఘాల బలోపేతానికి సహకార వారోత్సవాలు దోహదపడతాయని నేరేడుచర్ల పీఏసీఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల పీఏసీఎస్‌లో 71వ సహకార వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయపతాకాన్ని ఆయన అవిష్కరించి ప్రసంఘించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాస్‌రాంచంద్రారెడ్డి, తాళ్ల చిన్నరామకృష్ణారెడ్డి,సురేష్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, కట్ట సత్యనారాయణ రెడ్డి, నూకల వెంకటరెడ్డి, పోరెడ్డి పద్మా రాంరెడ్డి,వేముల జయమ్మ, ఫ్రాన్సిస్, సిబ్బంది పాల్గొన్నారు.





## నెహ్రూ సేవలు మరువలేనివి

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** భారతదేశ సమగ్ర అభివృద్ధిలో జవహర్ లాల్ నెహ్రూ ఎనలేని కృషి చేశారని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఆయన సేవలను కొనియాడారు, గురువారం భారత్ తొలి ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక గడియారం సెంటర్లో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, , అనంతరం ఆయన మాట్లాడుతూ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.ప్రతి ఒక్కరు నెహ్రూను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరస్వామి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మొగరాల వీరస్వామి మృతి చాలా బాధాకరమని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ నాయకులు రాపోలు నవీన్ అన్నారు. మలిదశ ఉద్యమకారుడు వీరస్వామి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతదేహంపై పూలమాలలు ఉంచి ఘననివాళులు అర్పించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ వీరస్వామి ఉద్యమకారుడిగా, నాయీబ్రాహ్మణ సంఘం నాయకుడిగా మండలంలో ఆయన ఎనలేని సేవలు చేశారన్నారు. ఇంజమూరి రాజేష్, హుస్సేన్, శంకర్, తకెళ్ళ నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధ్గని శ్రీశైలం తల్లి మధ్గని నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పెండెం పురుషోత్తం, కొడిమాల యాదగిరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, కోరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు చుంచు మల్లయ్య పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేలో రాజీ పడొద్దు : కలెక్టర్



**ప్రజాపక్షం/చిట్యాల :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నాణ్యత విషయంలో ఎవరు కూడా రాజీ పడకూడదని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గురువారం రోజున సర్వే జరుగుతున్న తీరును ఆమె తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చిట్యాల మున్సిపాలిటి 61 శాతం సర్వే పూర్తి చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఇందుకు సంభందిత అధికారులను ఆమె అభినందించారు. ముందుగా ఆమె మున్సిపల్ కార్యాలయంలో సర్వేకు సంభందించిన రికార్డులను, ఫారాలను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని మొత్తం 26 ఎన్యుమరేషన్ బ్లాకులు ఉండగా, రిజర్వుతో కలుపుకుని 29 మంది ఎన్యుమేటర్లతో కలిసి ఇప్పటి వరకు 3831 ఇండ్లకు గాను, 2290 ఇండ్లు పూర్తి చేసినట్లు కలెక్టర్‌కు అధికారులు వివరించారు. సర్వే నిర్వహించిన అనంతరం డేటా ఎంట్రి, సర్వే ఫారాలు భద్ర పరిచిన బీరువాలను ఆమె తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. 7, 8, 22 వబ్లాక్‌లోని ఎన్యుమరేటర్లు జాన్ కిషోర్, శ్రవణ్, సయ్యద్ అహ్మద్ నిర్వహించిన గృహాలకు వెళ్ళి వారు చేసిన సర్వే వివరాలను కలెక్టర్ గృహా యజమానితో అడిగి సరిచూసుకున్నారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ పి వీరేందర్, తహసిల్దార్ కృష్ణ, ప్రత్యేక అధికారి శ్రవణ్, ఎంపిడివో తదితరులున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి




**ప్రజాపక్షం/తిరుమలగిరి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ న్నారు. గురువారం పట్టణంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తాన్నారు. ప్రభుత్వంనుండి అందాల్సిన సంక్షేమ పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇళ్ళ ప్లాట్లు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. పెద్ద పత్రికలతో పాటు సోషల్‌మీడియా, చిన్న పత్రికలు ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, నాయకులు వీరేష్, జనార్ధన్, ప్రెస్ జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు, కందుకూరి లక్ష్మయ్య, డిజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి రహమాన్, దామోదర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లేపాక కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, నాయకులు చిరంజీవి, శ్రీనివాస్, రవందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన బిల్లులు పెంచాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా పాఠశాలలో మధ్యాహ్న బోజన బిల్లులను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతుంది కానీ విద్యార్థులకు భోజనానికి ప్రభుత్వం రూ. 9.95రూపాయలు మాత్రమే అందిస్తుందన్నారు. దీంతో విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందడం లేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మెస్ చార్జీలను పెంచిన ప్రభుత్వం విద్యార్థుల మెస్ చార్జీలను పెంచి ఏజెన్సీలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వినయ్ తరుణ్, గోపి, సంతోష్, సందీప్, రహీం, కళ్యాణ్, గౌతమ్, సౌజన్య పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఫోటో మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్టు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు గురువారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే ఉద్యమ నాయకుడు జగదీష్ రెడ్డి ఫోటోను మార్ఫింగ్ చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నెమ్మాది భిక్షం, జీడి భిక్షం, సవరాల సత్యనారాయణ, తూడి నర్సింహ్మా రావు, ఉప్పల ఆనంద్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దు

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా నిర్వహకులు చూడాలని సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్ఐ సురేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో కొనుగోలు నిర్వహించాలన్నారు. ఏదైన ఇబ్బందులు అయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలి



**ప్రజాపక్షం/చివ్వెంల:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాక్స్ (శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కో ఆపరేటీవ్ సొసైటి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులను అమ్ముకొని నష్టపోవదన్నారు. ప్రభుత్వం రైతులకు నష్టం కలగకుండా ఉండేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 15శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే వెంటనే కాంటాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇన్‌చార్జీ సైదా నాయక్, చాంప్లా నాయక్, లింగా నాయక్, వెంకన్న నాయక్, లాలు నాయక్ పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలు



**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా గురువారం రోజు శాలిగౌరారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ తాళ్లూరి మురళీ ఏడు రంగు(ఇంద్రధనస్సు)సహకార జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘంలోని సభ్యులకు సేవింగ్స్ ఖాతాలు, ఫిక్స్ డిపాజిట్ ఖాతాలు, బంగారు అభరణపై అప్పులు, స్వల్ప కాలిక రుణాలు అందజేయడం జరుగుతుందని, రైతుల అవసరాల నిమిత్తం పెట్రోల్ బంకును మన సంఘం నుండి పెట్టడం జరిగిందని అన్నాడు.ఎంఎస్సీ పథకం క్రింద 500 మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం, ఆఫీస్ బిల్డింగ్ నిర్మించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రాస్తాపురం సోమయ్య,గిరగాని వెంకన్న, వంగూరి కవిత, దాసరి అవిలయ్య,సిఈఓ నిమ్మల ఆంజనేయులు,యరాల పద్మ,కర్నాటి శంకర్,నిమ్మల నరేష్,చిలుకూరి సుమన్, తాటిపాముల జయరాజు పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి



**ప్రజాపక్షం/మోతె:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేకువచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని రాఘవపురం, భిక్య తండ, లాల్ తండా గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లకు ఎలాంటి తప్పులు లేకుండా సంపూర్ణ సమాచారాన్ని ప్రజల నుండి సేకరించాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంతో పాటు నర్సరీలను సిద్ధం చేయాలని కార్యదర్శులను సూచించారు. ఈ

## సఖీ సెంటర్ సందర్శన



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఉమా దేవి గురువారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యాలయంలోని సర్వీవోర్ కిట్, వివిధ రిజిస్టర్లను తనిఖీ చేసికార్యాలయ సిబ్బందితో మాట్లాడారు. మహిళా, శిషు, దివ్యాగుల, వయోవృద్ధుల శాఖలో మహిళాపై వివిధ అంశాలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు, ఎంపిడిఓ రూప, సఖి సెంటర్ అడ్మిన్ సిహెచ్ హేమలత, డిహెచ్ఆ డబ్ల్యూ, సిబ్బంది, సఖీ సిబ్బంది ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యులు వినయ్ కుమార్ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. ఔషదగది, ఓపిని సైతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టాప్ నర్సు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని పిఏసిఎస్, వస్తాకొండూరు పిఏసిఎస్ కేంద్రాలను గురువారం ఆలేరు ఏడిఏ పద్మావతి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల అన్నారు. రైతులు తేమ శాతాన్ని చూసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ్గం అందిస్తున్న మద్దతు ధరలను పొందాలని అన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మౌలిక సదుపాయలు కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ఎంఏవో సుజాత, ఏఈవోలు క్రాంతికుమార్, ఆక్షాంక్ష, మంగ, కుమారస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బెంచీల బహుకరణ



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం నల్లగొండ స్నేహా లయన్స్ క్లబ్ వారు 12 డెస్క్ బెంచీలను గురువారం అందజేశారు. పాఠశాలకు కావల్సిన మౌలిక వసతులను భవిష్యత్తులో అందజేయడానికి తమ వంతు సహకారాన్ని అందజేస్తామని సభ్యులు ఈ సందర్భంగా హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ చైర్మన్ సరళావెంకట్‌రెడ్డి, పాఠశాల గుత్తా రాంమోహన్, మండల విద్యాధికారి సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ పరిశీలన

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను డిసిపి రాజేష్ చంద్ర పరిశీలించారు. ఈసందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశిలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, యువత మత్తు పదార్థాల భారీన పడకుండా చర్యలు తీసుకోని అవగాణ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.



## కథల పోటీలలో హన్సికకు రాష్ట్ర బహుమతి



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సీమ హన్సిక రాష్ట్ర స్థాయి బహుమతిని సాధించింది. తెలంగాణ సాహిత్య అకాడమి, తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో బాలల దినోత్సవానిన పురస్కరించుకుని నిర్వహించిన బాలల కథల పోటీలలో 8వ తరగతి చదువుతున్న హన్సిక రాసిన 'సాహసం' కథ ఎంపికయ్యింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురువారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్మపర్సన్ అలేఖ్య పుంజాల, ప్రముఖ కవి అందెశ్రీల చేతుల మీదుగా హన్సిక రూ. 1000 నగదు బహుమతి, మెమెంటో, సర్టిఫికెట్‌ను అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మసరం శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయిని, రచయిత్ర డాక్టర్ ఉప్పల పద్మ, సాహితీవేత్తలు పెరుమాళ్ళ ఆనంద్, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, సాహితీవేత్త బూ రుగు గోపికృష్ణ తదితరులు ఆమెను అభినందించారు.

## కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ ఉద్యోగ టిజెఎసి నిరసన



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్,ఇతర ఉద్యోగ సిబ్బందిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఉద్యోగ టిజెఏసి ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిజెఏసి నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ కలెక్టర్ ఉద్యోగ సిబ్బందిపై దాడి సంఘటనను ఉద్యోగులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు.ఒక జిల్లా అధికారిపై దాడులు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.దాడులకు పాల్పడిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం టిజెఏసి చైర్మన్ నాగిళ్ల మురళి, నల్లగొండ ఆర్‌డిఓ అశోక్ రెడ్డి, సిపిఓ గూడా వెంకటేశ్వర్,శ్రీనీవాస్, సైదులు,కృష్ణమూర్తి,శేఖర్రెడ్డి ,నర్సింహాచారి,లక్ష్మయ్య,డిఐ రాజు,సైదులు నాయక్, రమ్యసుధ, రుణా దేవి, మనోజ్ ప్రదీప్,విజయ్ కృష్ణ,రణదేవ్, ఇతర ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అల్పాహారం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి రమేష్ మౌనిక దంపతుల కుమార్తె స్మృతి ఆరు నెలల వయస్సులో అనారోగ్యంతో గత ఏడాది మృతి చెందింది. ఆ చిన్నారి మొదటి సంవత్సరికం, బాలల దినోత్సవం సందర్భంగా ఆ దంపతులు స్మృతి జ్ఞాపకార్థం గురువారం తెలంగాణ సోలిడార్ బదిరుల విద్యార్థులు 80 మందికి అల్పాహారం అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు గార్ల భాస్కర్, నరేష్, చంద్రయ్య, సైదా, రంగారెడ్డి, భరత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





## బాలల దినోత్సవం

**మర్రిగూడ/ దామెర భీమనపల్లిః** మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శ్రీను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూబాల్యం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యంజల మంజులత,కొండ శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచం ఎర్రజెండా వైపు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లిః** రానున్న కాలం ఎర్రజెండాదని ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చినారు.గురువారం నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు. ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, జాల యాదమ్మల అధ్యక్షతన ఎనిమిదవ మండల మహాసభ నిర్వహించారు.మహాసభలో వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన ప్రజలను సమీకరిం చి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లోకం దాల ప్రమీల,మండల కార్యదర్శి చెరుకు పెద్దులు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శ కుమ్మరి శంకర్,కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య ,దండు రవి, కల్లూరి కంఠ మహేశ్వర్ ,నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులతో తహసీల్దార్

**ప్రజాపక్షం /నిడమనూరుః** నిడమనూరు తహసిల్దార్ జె కృష్ణయ్య బాలల దినోత్సవం సందర్భంగా మండల పరిధి సోమోరిగూడెం పాఠశాలలో విద్యార్థులతో కాసేపు సరదాగా గడిపారు, సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించేందుకు గురువారం మండల పరిధి ఊట్కూర్, సోమవరిగూడెం తదితర గ్రామాలలో కుటుంబ సర్వేను పరిశీలించిన తహసిల్దార్ కృష్ణయ్య సోమోరిగూడెం పాఠశాలకు చేరుకుని తరగతి గదిలో విద్యార్థుల వద్దకు వెళ్లి పలు అంశాలపై విద్యార్థుల నుండి సమాధానం రాబట్టడంతో పాటు భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులను నెహ్రూ గురించి అడిగి తెలుసుకోవడం తో పాటు జవహర్ లాల్ నెహ్రూ గూర్చి పలు విషయాలను విద్యార్థులకు వివరించారు.

## కథా రచన పోటీలో తాటికల్ విద్యార్థి స్టేట్ ఫస్ట్




**ప్రజాపక్షం /(నల్లగొండ) నకిరేకల్ :** బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి కథారచన పోటీలో మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఆకిటి ఆశ్రిత రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రిత రచించిన నేను డాక్టర్ నవుతా అనే కథ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది ఈరోజు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు ఆచార్య అలేఖ్య పుంజాల, తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన లోక కవి అందెశ్రీ చేతుల మీదుగా మూడు వేల రూపాయల నగదు, ప్రశంసా పత్రం జ్ఞాపిక అందుకున్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజా పక్షం/ హాలియాః** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న పూర్వపు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని పేరూరు గ్రామంలో ఉన్న శివాలయాన్ని సందర్శించి అందులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన తర్వాత ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి నియోజకవర్గం లోని వివిధ ఆలయాలను సందర్శిస్తూ పూజలు నిర్వహిస్తూ దేవాలయాల్లో నెలకొన్న సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పురాతన దేవాలయాలను వాటి వివరాలను తెలుసుకొని శిథిలావస్థకు చేరిన ఆలయాలకు పూర్వ వైభవం తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## రైతులకు టోకెన్లు పంపిణీ



**ప్రజాపక్షం/నేరేడుచర్లః** సన్నరకం ధాన్యం కొనుగోల్లో గందరగోళం తలెత్తకుండా చూసేందుకు ప్రభుత్వం టోకెన్ విధానాన్ని అమలు చెయ్యగా, రైతులు మిర్యాలగూడ రైస్ మిల్లులల్లో ధాన్యం అమ్మకోవడానికి వీలుగా నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి చెక్‌పోస్టు వద్ద రెవిన్యూ,వ్యవసాయశాఖ,మార్కెట్, పోలీస్ అధికారులతో కలిసి గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, టోకెన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురిగి సైదులు, సీఐ చరమంద రాజు, అగ్రికల్చర్ అఫీసర్ జావీద్, ఎసై రవీందర్,తాళ్లసురేష్‌రెడ్డి, రణపంగు నాగయ్య, యామిని వీరయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సమగ్ర ఇంటింటి సర్వేకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు తమ పూర్తి వివరాలు ఇచ్చి సహకరించాలని జిల్లా ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని 27,28,29,40వ వార్డుల్లోఆకస్మీకంగా సర్వేను తనిఖీ చేశారు. పట్టణంలో సర్వే జరుగుతున్న తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటల్ వచ్చే సమయంలో ఇంటి వద్ద లేనివారు కూడా ఇప్పుడు సర్వేలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు తమ ఆధార్, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం వివరాలను ఎన్యూమరేటర్లకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, నవీన్, పూర్ణచంద్రారెడ్డి, వసుంధర, సైదులు, ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఎఈ మనోజ్, సిబ్బంది ఉన్నారు.



## విజేతలకు బహుమతులు

**ప్రజాపక్షం/డిండి:** క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి, ప్రతిభను పెంచడంలో ఎంతో ఉపయోగప డతయని దేవరకొండ ఆర్డివో రమణారావు అన్నారు. గురువారం డిండి గురుకుల పాఠశాలలో జరుగుతున్న జోనల్ క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై విజేత లకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపి డివో వెంకన్న, ప్రిన్సిపాల్‌లు సునీత, శౌరి, స్పోర్ట్స్ ఇంచార్జీలు జ్యోతిర్మయి, శ్రీదేవి, జ్యోతి, నాగలక్ష్మి, ఆర్ఐ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవతోనే సంతృప్తి



**ప్రజాపక్షం/డిండి:** ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. గురువారం డిండి మండలంలోని చెరుకుపల్లి (బొల్లనపల్లి) తండాలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి కావాల్సిన గ్రిల్స్ ఏర్పాటుకు ఆర్థిక సాయాన్ని అంద జేశారు. అనంతరం ఇటీవలే హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న పెద్దతండా వాసి రవి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ. 25వేల చెక్కును మృతుని భార్య శైలజకు అందజేశారు. హాజ్యతండా గ్రామ పంచాయతీ ఆంబోతు తండాలో తండా వాసుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతుగా రూ. 100116లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తండా ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన అధికారులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గురువారం పట్టణంలో రాష్ట్ర పరిశీలకులు పర్యవేక్షణ జరిపారు. పట్టణంలోని సీతారాంపురం, ముత్తిరెడ్డికుం టలలో సర్వేను డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారి జె.రవిచంద్ర, నల్లగొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.కోటేశ్వర్‌రావులు పరిశీలించారు. తప్పులు దొర్లకుండా సర్వే చేయాలన్నారు. పట్టణంలోని ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



## కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ప్రజాపక్షం/యాదాద్రి :** వికారాబాద్ జిల్లా కలెక్టర్, పలువురు ఉద్యోగులపై జరిగిన దాడిని ఖండిస్తూ భోజన విరమ సమయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జెఏసి సంఘ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగా ధర్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజల కోసం పనిచేస్తు న్నారని అట్టి వారిపై దాడి జరగడం సరి కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులు విధుల పట్ల సేవలు అందించేటప్పుడు రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తేవాలన్నారు. చట్టం ప్రకారం వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మల్లా జరగకుండా అందరం ఏకధా టిగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం జేఏసీ



సంఘ నాయకులు, ఉద్యోగస్తులు జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, కోజేఏసీ చైర్మన్ భగత్, ప్రెసి డెంట్ జగన్ మోహన్ ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు, తదితర శాఖల ఉద్యోగస్తులు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార బ్యాంకుల బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల బలోపేతానికి సభ్యులం దరూ కృషి చేయాలని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్‌లు కోరారు. గురువారం ఆ బ్యాంకు ప్రధాన కార్యా లయం పోచంపల్లిలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలను బ్యాంకు సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సహ కార జెండాను ఆవిష్కరించారు. బ్యాంకు సిబ్బంది పాలకవర్గం సహకార గీతాన్ని ఆలపించి అనంతరం సహకార సభ్యులచే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరె క్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, ఏలే హరిశంకర్, సురేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, మక్తాల నరసింహ, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ రాచ కొండ మధుసూదన్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి:** 57వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలు భువనగిరిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఆ తర్వాత గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, శెట్టి బాలయ్య, బట్టు రామచంద్రయ్య, రత్నాపురం బలరాం, మాటూరు బాలేశ్వర్, జంపాల అంజయ్య, కూర వెంకటేశం, రోటరీ క్లబ్ అధ్యక్షులు కరిపే నర్సింగ రావు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడిగా కొలనుపాక



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణం లోని రామగిరిలోగల హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నూతన అధ్యక్షులు కొలను పాక రవికుమార్ మాట్లాడుతూ ఆలయంలో జరిగే ఉత్సవాలు అభిషేకాలు,అన్నదాన కార్యక్రమాలు పర్యవేక్షణకు నిధులు సమీకరణకు ఈ మండల కాలం నిత్యం నిర్వహించడం జరుగుతుంది అన్నా రు. శబరిమలైలో జరిగే విధంగా ఇక్కడ కూడా పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ కమిటీ గురు స్వాముల ఆధ్వర్యంలో సజావుగా సాగడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యవర్గాన్ని నల్లగొండ సబ్ రిజి స్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిద న్నారు. నవంబర్ 15 సాయంత్రం మండల కలశ ప్రతిష్ట కార్యక్రమం 41 రోజులు ఉదయం స్వామి వారికి అభిషేకాలు మధ్యాహ్నం భక్తులకు అన్న దానం రాత్రి 7 గంటలకు పడి పాట కార్యక్రమం ఉంటుంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్య క్రమాలు విజయవంతం చేయలని కోరారు.

**నూతన కమిటీ :** కమిటీ అధ్యక్షులుగా కొలనుపాక రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి లక్ష్మణ్ గౌడ్ ,కోశాధికారిగా బూరుగు బాల మల్లయ్య,ఉపా ధ్యక్షులుగా బండవెంకటేశ్వర్లు,బొడ్డు శంకర్ ,సహా య కార్యదర్శిగా కలగోని కొండల్,అల్లివేణు యాదవ్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా తాతా లక్ష్మీనాథ్,మేడం విశ్వ ప్రసాద్,కోరెళ్ళ వెంకటేశ్వర్లు,విగ్నేశ్వర్ రెడ్డి,రాచకొండ చందు,తుపాకీ బిక్షం,ఆలయ ప్రధాన గురు స్వామి,నోముల శ్యామ్ ఉప గురుస్వామి,కలి శన్ అశోక్ లను ఎన్నుకున్నారు.

## నెహ్రూ చిత్రపటానికి నివాళులు

**ప్రజాపక్షం-/ మిర్యాలగూడ:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని జవ హర్‌లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సయ్యద మహబూబ్‌అలీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని,



ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్ర మంలో ఉబ్బపల్లి సత్యం, నిస్సార్ అహ్మద్, వాలం టైన్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి విద్య, నాణ్యమైన భోజనం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** విద్యార్థులకు మంచి విద్య మరియు నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాం క్షలు తెలిపారు. పిల్లలతో కలిసి సరదాగా కొద్దిసేపు ముచ్చటిం చారు. పిల్లలకు మంచి విద్యను అందించి ఉన్నత స్థాయికి చేరేలా ఉపాధ్యాయులు విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజ నంను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థమవుతుందా అని విద్యార్థి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## 'జర్నీ' కొనసాగుతూనే ఉండాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రచించి, ముద్రించ బడిన 'జర్నీ' పుస్తకం ఒక అద్భుత కథా సంకలనమని, ఈ జర్నీని విద్యార్థులు ఇలాగే కొనసాగించాలని ప్రముఖ సాహితీవేత్త, కవి ఏనుగు నర్సిం హ్మారెడ్డి ఆకాంక్షించారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన జర్నీ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పాఠశాల నుండి రెక్క విప్పిన బాల్యం యాత్రా నుభవాలతో వచ్చిందని, బాల సాహిత్యంలో ఒక అద్భుత సృష్టి అని ఇప్పుడు జర్నీ కథా సంకలనం తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే ప్రక్రియలో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు పందరి రమేష్ అధ్యక్షత వహించగా ప్రముఖులు మేరెడ్డి యాదగిరిరెడ్డి, పెరుమాళ్ళ ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణ, సాగర్ల సత్తయ్య, కూరెళ్ళ శ్రీనివాస్, ఉప్పల పద్మ పాల్గొన్నారు.

## స్నేహితురాలి పెండ్లికి వచ్చి అనంత లోకానికి...

**ప్రజాపక్షం/మర్రిగూడ:** స్నేహితురాలి పెండ్లి శుభకార్యానికి వచ్చి కాలువలో పడి ఈత రాక వరంగల్ కు చెందిన యువకుడు గురు వారం ఉదయము మృతి చెందాడు. ఈ సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాలకు వెళ్తే మండలములోని రామ్ రెడ్డి పల్లి గ్రామములో ఓ శుభకార్యానికి వరంగల్ కు చెందిన బాలచందర్ (25) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి వచ్చాడు.8 మంది స్నేహితులతో హైదరాబాదు నుండి వచ్చిన బాల చందర్ స్నానం చేయడానికి వెళ్ళాడు, ప్రమాద వ శాతు కాలుజారి కాల్వలో పడిన ఈత రాకపోవడంతో మృతి చెందాడు. మృతుడు బాలచందర్ తల్లి తండ్రి చిన్నప్పుడే మృతి చెందినట్లు స్నేహితులు తెలిపారు. ఈ ఘటనా స్థలానికి మర్రిగూడ ఎస్సై కే రంగారెడ్డి చేరు కొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'డయల్ 100' పై అవగాహన




**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండలం లోని వివిధ గ్రామాలలో మోటకొండూరు పోలీసులు డ్రగ్స్ నిర్మూలన, డయల్ 100, సైబర్ నేరాలపై ప్రజ లకు అవగాహన కల్పిస్తు న్నారు. తేర్యాలలో ప్రదీప్ కుమార్, రవి కుమార్ అనే కానిస్టేబుల్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల వైపుకు వెల్లి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, ప్రజలు అత్యవసర సమయాలలో పోలీసుల సహాయం కోసం 100 నెంబర్‌కు పోన్ చేసి సమాచారం అందిస్తే సహాయం చర్యలు ఉంటాయని తెలిపారు.

# దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే



కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**ప్రజాపక్షం/కోదాడ:** దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బాలల హక్కుల రక్షణకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి చాచానెహ్రు ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ సలీం షరీఫ్‌తో పాటు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జాతీయ బాలల దినోత్సవంను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్‌కేఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ఏకుల అనిత, కరస్పాండెంట్ విజయ, ఉపాధ్యాయులు నాగలక్ష్మి , బ్లెస్సి, మేర్సీ,లావణ్య, చిన్ని, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం–/ మిర్యాలగూడ:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అభ్యాస్ ప్రైమర్ పాఠశాలలో స్కూల్ డైరెక్టర్ వంగాల పుష్పలత నిరంజన్‌రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పలు వేషాధారణలతో ఆకట్టుకోగా బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి అనిత, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా చైతన్యనగర్‌లోని శిష్య ది స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి బాలల దినోత్సవం, నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా సెయింట్‌జాన్స్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సంధర్భంగా బాలల దినోత్సవమును తల్లిదండ్రులు తమ పిల్లలతో జెడ్‌పిహెచ్ఎస్ కొరటికల్‌లో జరుపుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి దేశ సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనివస చారి, వెంకటేశం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో గురువారం జాతీయ బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు లెమన్ స్పూన్, రన్నింగ్ కాంపిటీషన్ ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు క్విజ్, డ్రెస్ కాంపిటీషన్ 3, 4, 5 తరగతి విద్యార్థులకు ఎస్ఏ కాపీ రైటింగ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, జకియా, లావణ్య, శిరీష, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే మహాఇష్టమని, అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. గురువారం బాలల దినోత్సవంను పునస్కరించుకుని పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . పిల్లలు వివిధ వేషధారణల దుస్తులు ధరించి, ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తూ ఆకట్టుకున్నారు.




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జయ పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకులు, దేవతామూర్తుల వేషాదారణ చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులను, తల్లిదండ్రులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జల్లా పద్మ, బింగి జ్యోతిలు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాద్రాది భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుద్దాల ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రు జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల గెజిటెట్ ప్రధానోపాధ్యాయులు, గంధం చంద్రకళ, జిల్లా కమ్యూనిటి మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డిలు మాట్లాడుతూ పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గడ్డమీది పాండరి, మండల విద్యాధికారి, సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గిరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /(నల్లగొండ) నకిరేకల్ :** నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, పిల్లలు క్రమశిక్షణతో పట్టుదలతో కృషి చేస్తే ఉన్నత స్థానాలు అందుకోగలరని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని తాటికల్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరంలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతిని




పురస్కరించుకోని గ్రామానికి చెందిన వడ్లకొండ మల్లేష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, ప్రధానోపాధ్యాయులు తోటకూరి శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, పాఠశాల ఛైర్మన్ నాగునిరోష, నిమ్మగడ్డ పద్మారావు, మల్లం మల్లేశం, రవ్వ వెంకటేశం, కేస సాయి, రుద్రాల విక్కి, కేశ సందీప్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు సుధారాణి, ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, రఘురాంరెడ్డి, జయశ్రీ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** బాల బాలికల సాధికారికతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి



నరసింహారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాటశాలలోల బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని బాల పరిరక్షణ అధికారి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు నాగరాజు, భిక్షం, రాంరెడ్డి, సిడిపిఓ ఇన్‌చార్జీ విజయ చంద్రిక, హెడ్ మాస్టర్ పద్మ, అధికారులు, పాఠశాల అద్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాల:** మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని



వాన్ని మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పలు పాఠశాలలో విద్యార్థులకు ఆట, పాట, క్విజ్, చిత్రలేఖనం లాంటి పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది పద్మ, షమీ మున్నీసాబేగం, బత్తుల కన్నయ్య, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎం మాధవి, జుబీద, కె మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, ఆసియా, స్వప్న, జిట్ట శ్రీనివాస్, ఉరుమడ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** భారత మొదటి ప్రధాని చాచా నెహ్రు 135వ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 14న మండలంలోని కొండాపురం ఎంపి యుపిఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్దులతో కలిసి నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాపక్షం/చండూరు మున్సిపాలిటీ : నవంబర్ 14 భారత మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ




జయంతిని పురస్కరించుకొని నిర్వహించే బాలల దినోత్సవ వేడుకలను చండూరు మున్సిపాలిటీలోని సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్ , లతీఫ్ పాష, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ విద్యా సంస్థల యందు గురువారం నవంబర్ 14 జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.




**ప్రజాపక్షం/డిండి;** నేటి బాల బాలికలే రేపటి భావి భారత పౌరులు అని డిండి గ్రామ మాజీ సర్పంచ్, మత్స్య కారుల సొసైటి చైర్మన్ మేకల కాశన్న అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మేకల కాశన్న రూ. 12వేలతో 200 మంది విద్యార్థులకు టై, బెల్టులు తన చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు చాక్లెట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బాధమోని శ్రీనివాస్‌గౌడ్, పోలం లక్ష్మణ్, దినేష్, లింగమయ్య, విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు రామారావు పాల్గొన్నారు.

